neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 15 మంగళవారం జూన్ 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-


## తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి



హైదరాబాద్,జూన్ 15నీలగిరివార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త


హైదరాబాద్‌లోని వారి నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం, అలాగే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయాలు పంచుకున్నారు.అలాగే దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చ జరిగినట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.ఈ భేటీ కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా సేవకు సంబంధించిన పలు కీలక అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు.

ళ11:18 ఖఎ, 15/6/2026ర ం91 98487 11691: ??



# ప్రైవేట్ స్కూల్స్ ''లేటెస్ట్'' వ్యాపారం





### బ్యాగులు,బుక్స్, డ్రెస్సులు, స్కూల్ లోనే కొనాలి.

### అడ్మిషన్ తో లక్షల్లోదోపిడి..

నీలగిరివార్త

కరీంనగర్‌లో ప్రైవేట్ స్కూల్స్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం -- విద్యతో పాటు బ్యాగులు, పుస్తకాల వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణలు..కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చుతున్నాయనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, యూనిఫామ్ డ్రెస్సులు, పుస్తకాలు అన్నీ స్కూల్ ద్వారానే కొనాలని ఒత్తిడి చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తల్లిదండ్రుల వివరాల ప్రకారం, కొన్ని స్కూల్స్ "కంపల్సరీ కిట్" పేరుతో పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లను ఒకే ప్యాకేజీగా అమ్ముతున్నారు. వీటి ధరలు బయట మార్కెట్‌తో పోలిస్తే అధికంగా ఉండటంతో విద్యా ఖర్చు భారంగా మారుతోందని చెబుతున్నారు.

అలాగే, యూనిఫామ్‌లు, షూస్, బ్యాగులు కూడా స్కూల్ సూచించిన షాపుల్లోనే కొనాలని చెప్పడంతో తల్లిదండ్రులకు ఎంపిక స్వేచ్ఛ లేకుండా పోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యా నిపుణులు మాట్లాడుతూ, విద్యా సంస్థలు నిబంధనల ప్రకారం విద్యార్థులపై అదనపు వాణిజ్య ఒత్తిడి తేవకూడదని సూచిస్తున్నారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు బయట మార్కెట్‌లో కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉండాలని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, స్కూల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా నియంత్రణలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.మొత్తం మీద కరీంనగర్‌లో ప్రైవేట్ స్కూల్స్ వాణిజ్య విధానాలపై తీవ్ర చర్చ కొనసాగుతోంది.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:

నర్సరీ లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరి ని ఎంపీఓ ఆంజనేయులతో కలసి నర్సరిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వన సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఎంపీఓ మాట్లాడుతూ మొక్కలు నాటే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరచి నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మిని అభినందించారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.



## మోడీ హామీల అమలుపై చెప్పండి...

# నేను రాజీనామాకు సిద్ధం...

- మెట్రో విస్తరణకు మోకాలడ్డిన కిషన్ రెడ్డి
- హైదరాబాద్ అభివృద్దిని విస్మరించిన కేంద్రమంత్రి
- కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం
- ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు



హైదరాబాద్,జూన్15 నీలగిరి వార్త

మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు.



## ఇరాన్‌తో శాంతి ఒప్పందంతో మార్కెట్లో మళ్లీ జోరు


- అమాంతంగా పెరిగిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ,జూన్15 నీలగిరి వార్త

దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండికి మళ్లీ గిరాకీ పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ బలోపేతం వంటి కారణాలతో ఈ లోహాల ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఇరాన్‌తో డీల్ కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో మూడు నెలలకు పైగా సాగిన యుద్ధానికి ముగింపు లభించిన ట్లయ్యింది. ఈ పరిణామాలతో ముడి చమురు ధరలు భారీగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ 83 డాలర్లకు పడిపోయింది. అటు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 53 పైసలు బలపడి 93.65 వద్ద ట్రేడ్ అవుతోంది. సోమవారం హైదరాబాద్ లో 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,490 పలికింది. అటు వెండి ధర కూడా ఎగబాకింది. కేజీ వెండి ధర రూ.2.57లక్షలకు చేరింది. గతవారం ఒకదశలో బంగారం ధర రూ.1,50,000 కన్నా దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 4,323 డాలర్లు, ఔన్సు వెండి ధర 70.38 డాలర్లకు చేరింది. గతవారం పసిడి ధర ఒక దశలో దాదాపు 4000 డాలర్లకు తగ్గింది. ఇక, కమొడిటీ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.1,53,258గా ఉంది. వెండి ఫ్యూచర్స్ ధర రూ.2,52,383గా ట్రేడ్ అవుతోంది.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా సిరిపోతు శ్రీరాములు

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా దేవరకొండ పట్టణానికి చెందిన సిరిపోతు శ్రీరాములు ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ పట్టణానికి చెందిన శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షులు తిరుపతి పద్మశాలి నిత్యా అన్నదాన సత్రం ,బాసర నిత్య అన్నదాన సత్రం కార్యదర్శి గా ,భద్రాచలం నిత్య అన్నదాన సత్రం సత్రాలకు సభ్యులుగా కొనసాగుతూ మరో మారు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియామకం కావడం పట్ల దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మరిన్ని పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

- రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్15 నీలగిరి వార్త

:



తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించండి

కొండ హరీష్ గౌడ్.

నీలగిరి వార్త,హుజూర్ నగర్

భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ సతీష్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పట్టణంలోని పలు రకాల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా విచ్చేసిన కమిషనర్ కి స్వాగతం పలుకుతూ అదేవిధంగా పట్టణంలో చాలా రకాల సమస్యలు ఉన్నాయని,వాటిపై దృష్టి పెట్టాలని కోరారు.ముఖ్యంగా పట్టణంలో డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని, కొద్దిపాటి వర్షానికి నీళ్లన్నీ రోడ్ల మీదికి వచ్చి ప్రధాన రహదారితో సహా రోడ్లన్నీ కూడా చెరువులను తలపిస్తున్నాయని,లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి నీరు వచ్చి ఇల్లులు మునిగిపోయే ప్రమాదం ఉందని,వీటిని దృష్టిలో పెట్టుకొని శాశ్వత ముందస్తు చర్యలు తీసుకోవాలని,దోమల నివారణ కూడా చేయాలని,కాలుష్య నివారణతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని,పట్టణంలో కొన్ని కాలనీలలో కొత్తగా డంపింగ్ యార్డులు వెలుస్తున్నాయని వీటి వలన ఆయా కాలనీలలో విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని,వాటిని కూడా తొలగించి అక్కడ చెత్త వేయకుండా నిర్మూలించాలని కోరారు. మిషన్ భగీరథ కింద వేసినటువంటి వాటర్ లైనులకు కనెక్షన్ ఇవ్వకుండానే నీటి పన్నులు వసూలు చేస్తున్నారని తెలిపారు.వీటన్నిటిమీద పరిశీలన చేసి ఈ సమస్యలన్నిటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలని కొండా హరీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ తో పాటు బిజెపి నాయకులు పిడమర్తి చంద్రయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శిలు గుండా గోపి, రాళ్లబండి రామారావు,మేళ్లచెరువు లక్ష్మణ్, బలవంత్ సింగ్,ఓంకార్ సింగ్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జయవరం వద్ద రోడ్డు ప్రమాదం.. రేకుర్తి యువకుడు అక్కడికక్కడే మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ శివారులోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని రేకుర్తి గ్రామానికి చెందిన దానే రమేశ్ (30) తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వేములవాడ శివారులోని జయవరం వద్ద అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని, ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ?ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రమేశ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## ఇందిరాగాంధీకి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ

దేవరకొండ నీలగిరి వార్త

ఇందిరాగాంధీ గిరిజన రిజర్వేషన్స్ కల్పించడంలో చూపిన ముందుచూపు తో నేటికీ 50 సంవత్సరాలు పూర్తయి గిరిజనులు రాజకీయంగా ఎంతో అభివృద్ధి సాధించారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందిరా గాంధీ కి కృతజ్ఞతగా తెలంగాణ కాంగ్రెస్ గిరిజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న బస్సు యాత్ర కార్యక్రమం విజయవంతం చేయడానికి గాంధీ భవన్ లోని ఇందిరా భవన్ నందు ఏర్పాటు సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాజీ మంత్రి రవీంద్ర నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితర గిరిజన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు



# విద్యార్థికి విద్యుత్ ఘాతం:





### కలెక్టర్ సీరియస్, విచారణకు ఆదేశం

దేవరకొండ నీలగిరి వార్త

పాఠశాల విద్యార్థులతో ప్రమాదకరమైన పనులు చేయించవద్దని ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తున్నా, ఉపాధ్యాయుల తీరులో మార్పు రావడం లేదు. తాజాగా, విద్యార్థిని ప్రమాదకరమైన పనికి పురమాయించిన ఘటనలో విద్యార్థి విద్యుత్ ఘాతానికి గురైన ఘటనపై నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జరిగిన ఘటన:**

పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థిని మామిడాకులు తీసుకురమ్మని (లేదా పనులు చేయమని) పంపించగా, ఆ క్రమంలో విద్యార్థి అనుకోకుండా విద్యుత్ తీగలను తాకి విద్యుత్ ఘాతానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడటంపై ఆయన సీరియస్ అయ్యారు.

**అధికారుల క్షేత్రస్థాయి విచారణ:**

కలెక్టర్ ఆదేశాల మేరకు, నల్గొండ ఆర్డీవో పద్మప్రియ తక్షణమే సంబంధిత పాఠశాలను సందర్శించారు. ఘటనకు గల కారణాలపై పాఠశాల సిబ్బందిని, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ ద్వారా ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను, నివేదికను సేకరించారు.?విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి :సర్పంచ్ దున్నా శ్రీనివాస్.





నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ 4 నందు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులను 1 వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనము, సాయంత్రం స్నాక్స్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అని తెలిపారు.అంగన్వాడి సూపర్వైజర్ సరిత మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి మానసిక ఒత్తిడి గురికాకుండా ఆట పాటలతో విద్యను అందిస్తారని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ, స్వర్ణ కుమారి,శకుంతల, కవిత,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాబురావు, నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి దోపిడీ

**-ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి**

**-గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం విశాల పోరాటాలు చేపట్టాలి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్**

**-సమస్యల పరిష్కారానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన**

మంథని ప్రతినిధి,నీలగిరి వార్త జూన్ 15:

విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి ఫీజుల దోపిడి జరుగుతున్నదని, వీటి నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ డిమాండ్ చేశారు . వి బీ జి రాం జీ చట్టం రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాల ఐక్యవేదికల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మంథని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపల్లి మూడవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బి ప్రసాద్ మాట్లాడుతూ విద్యా, వైద్యం, నిరుద్యోగం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పేదలకు 14రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అందించడం లాంటి తదితర ప్రజా సమస్యలపై ఈనెల నుంచి ఆగష్టు వరకు క్షేత్ర స్థాయి పర్యటనలను చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రాథ మిక పాఠశాల లనుంచి విశ్వ విద్యాలయాల వరకు ఏండ్ల తరబడి పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య కేవలం 16నుంచి 19లక్షలు మాత్రమే ఉందన్నారు. తగినన్ని తరగతి గదులు, పర్నీచర్, టాయి లెట్లు, కాంపౌండ్ వాల్లు, క్రీడా సామాగ్రి, లైబ్రరీలు లేని పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నా యన్నారు. వసతి గృహాల్లో సౌకర్యాలు లేవని, ఇట్లాంటి పరిస్థితుల్లో బడ్జెట్లో కేటాయింపులు నామమాత్రంగా ఉన్నా యన్నారు. కేజీటు పీజీ ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. మరో పక్క ప్రయివేటు విద్యా సంస్థల్లో 30లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారన్నారు. వీరి నుంచి ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఈ విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఎందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావటం లేదని ప్రశ్నిం చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో పర్యటనలు, ప్రచార ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ రంగంలో 6,500 ఆస్పత్రుల్లో 70వేల పడకలున్నాయని చెప్పారు. పదివేలకు పైగా ఉన్న ప్రయివేటు ఆస్పత్రుల్లో లక్ష పడకలకు పైగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ప్రొఫెసర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితర సిబ్బంది కొరతతో పాటు నిధుల లేమి తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్క కార్పొరేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొ చ్చాయని విమర్శించారు. వైద్య ఖర్చులు భరించలేక రోగుల కుటుంబాలు



గుల్లవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రభు త్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రయివేటు వైద్యాన్ని ఆశ్రయి స్తున్నారని చెప్పారు. ప్రయివేటు ఆస్పత్రులలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. నిరుద్యోగులు జేఏసీలుగా ఏర్పడి ఆందోళనలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు లక్ష?ల ఉద్యోగ ఖాళీలను ఎందుకు భర్తీ చేయటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి అవకాశాలను కల్పించటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం ఫెయిలయిందని విమర్శించారు. రేషన్ షాపుల ద్వారా ఒక వ్యక్తికి ఆరు కేజీలు మాత్ర మే రేషన్ ఇస్తున్నారని గుర్తు చేశారు. వాటితో పాటు 14రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ ల అమలుపై రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని అన్నారు నిత్యవసర సరుకులు విపరీతంగా పెరుగుతున్న వాటిని కంట్రోల్ చెయ్యకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. 150 రోజులు పని దినాలు పెంచుతానని 400 కూలీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మోడీ ప్రభుత్వం తెచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని అమలు చేయమని ప్రకటిం చకపోవడం చూస్తే పేదల కడుపు కొట్టే దానిలో మోడీ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తేడా లేదని అన్నారు. ఇంటి స్థలం లేని వారికి 150 గజాల ఇండ్ల స్థలం ఇచ్చి ఇండ్ల స్థలం ఇస్తామన్న మాట భూమిలేని వ్యవసాయ కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 ఇస్తామని మహిళలకు 2500 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు తులం బంగారం 500 కే గ్యాస్ సిలిండర్ నిరుద్యోగులకు 5 లక్షల లోన్ వంటి హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని చెప్పారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మంద రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బూడిద గణేష్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్గయ్య, శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్, కెవిపి జిల్లా ఉపాధ్యక్షుడు మంతిని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వేల్పుల సురేష్, బి రవి, వి ప్రసాద్, ఇందారపు ఎల్లయ్య, గుండారం శ్రీనివాస్, ఉప్పు రమేష్, జంగ లక్ష్మి, తోట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# దేశాయ్ పేటగ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సూపర్వైజర్ షైని మాథ్యూ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా భీమారం మండలం దేశాయ్ పేట అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతలో అంగన్వాడీ కేంద్రానికి 3 సంవత్సరాల పిల్లలను పంపించడం గురించి తల్లులకి అవగాహన కల్పించారు, ప్రైవేట్ పాఠశాలకి దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు సర్పంచ్ ఇట్టేడి రాజారెడ్డి ఉపసర్పంచ్ అల్లూరి దివాకర్ సూపర్వైజర్ షైని మాథ్యూ, సెక్రటరీ అశ్విని ఏఎన్ఎం శిరీష, ఆశ లావణ్య,అంగన్వాడీ టీచర్ పద్మ తల్లులు తదితరులు పాల్గొన్నారు



# రాజన్న ఆలయాన్ని దర్శించిన ప్రభుత్వ ప్రముఖులు..






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయాన్ని గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వం ప్రోటోకాల్ మరియు పబ్లిక్ రిలేషన్స్ సలహాదారు హర్కర వేణుగోపాలరావు తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ శ్రీ బసవరాజ్ శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కటకం మృత్యుంజయం సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న అతిథులకు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందించడంతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చరిత్ర, ఆలయ విశిష్టత, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు .అనంతరం దేవస్థానం ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు అతిథులకు స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ఎస్పి మహేష్ బి గీతే వేములవాడ ఆర్డీవో కుమారి ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం - 28 జూన్ 2026, నేషనల్ డీవార్మింగ్ డే 13 జూలై 2026 మరియు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తేదీ: 15-06-2026 తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ గారి అధ్యక్షతన ఐడీఓసీ ఐ డి ఓ సి ప్రధాన సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమం, నేషనల్ డీవార్మింగ్ డే మరియు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అమలుపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గిరి, జెడ్పీ సీఈఓ చంద్ర నాయక్ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకట్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం. రోహిత్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటస్వామి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ మాట్లాడుతూ, జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు అందేలా వైద్య మరియు ఆరోగ్య శాఖ సమగ్ర ప్రణాళిక రూపొందించిందని, అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హత గల చిన్నారికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.








# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్న ఈవో రమాదేవి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో ఆలయ అభివృద్ధి చేస్తున్నాం..రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం..దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయంలో కోడెలను కట్టేసే సంస్కృతి ఉంది..150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు జరుగుతున్నాయి..విటి డి ఏ వైస్ చైర్మన్ ,అధికారులు దేవాదయ అధికారుల సమన్వయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి..పనులు ముమ్మరంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం..రాజన్న ఆలయాన్నిపూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు..రాజన్న ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు...రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఆలయాన్ని విస్తీర్ణం చేయాలని ఎదురుచూస్తున్నారు..ప్రజా ప్రభుత్వంలో నేడు అది నెరవేరుతుంది..ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం...నేడు అనిమిటి మండపా నిర్మాణ పనులు చేస్తున్నాం...స్వామివారి ప్రతిపాత్రమైన సోమవారం రోజన నిర్మాణ పనులు జరుగుతున్నాయి..ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పని చేస్తూ ముందుకు పోతున్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు వెళ్లిన రాజన్న ఆలయ అభివృద్ధిపై ఆరా తీస్తున్నారు..మహా మండపంలో అనిమిటి మండపం బ్రాహ్మణ సత్రం, కోటి లింగాలు, ధర్మ గుండం వంటి అన్ని నిర్మాణాలు ఏక కాలంలో జరుగుతున్నాయి..రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం..రాజన్న అబివృద్ధి చేస్తున్న నేపథ్యంలో భక్తులకు బీమేశ్వర స్వామి వారి సన్నిధిలో దర్శనం కల్పిస్తున్నాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నారు..రాజన్న స్వామి వారి








ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..త్వరలోనే రాజన్న అభివృద్ధిని పూర్తి చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తాం.. అని తెలిపారు

# సహాయం పేరుతో మోసం





## రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏటీఎం కార్డులు మార్చి ప్రజల ఖాతాలు ఖాళీ చేస్తున్న అంతర్రాష్ట్ర మోసగాడు అరెస్ట్ -- రిమాండ్‌కు తరలింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కేసు వివరాలను వెల్లడిస్తూ కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, లచ్చపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నర్సింలు (53) అనే రైతు తన కొత్త ఏటీఎం కార్డుకు నీకోసం పిన్ నంబర్ జనరేట్ చేసుకోవడానికి మాచారెడ్డి ఎ్ఠ ఏటీఎం కేంద్రానికి వెళ్లాడు. అక్కడ ఏటీఎం వినియోగంపై అవగాహన లేకపోవడంతో పక్కనే ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తి సహాయం తీసుకున్నాడు. ఇదే అవకాశంగా భావించిన నిందితుడు, రైతుకు తెలియకుండా ఆయన ఏటీఎం కార్డును మార్చి, వేరొక కార్డును అతనికి ఇచ్చి మోసగించాడు. అనంతరం బాధితుడి ఖాతా నుండి ఎల్లారెడ్డిపేట మరియు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ఏటీఎం కేంద్రాల ద్వారా విడతలవారీగా మొత్తం రూ.49,000/- నగదును అక్రమంగా డ్రా చేశాడు. మోసాన్ని గుర్తించిన బాధితుడు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వ్యూహాత్మక దర్యాప్తు - నిందితుడి అరెస్ట్జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్ మరియు సీసీఎస్ బృందం తమ సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.తేదీ: 15.06.2026 మాచారెడ్డి చౌరస్తాలోని ఎ్ఠ ఏటీఎం వద్ద మళ్లీ ఇలాంటి మోసానికి పాల్పడేందుకు నిందితుడు వచ్చిన సమయంలో, అక్కడ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంటాడి పట్టుకున్నారు. విచారణలో అతని పేరు సీపాల ఈశ్వరయ్య అని తేలింది. తానే ఈ మోసానికి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు.విచారణలో నిందితుడు సీపాల ఈశ్వరయ్య రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఇలాంటి ఏటీఎం కార్డుల మార్పిడి మోసాలకు పాల్పడినట్లు అంగీకరించాడు. ప్రస్తుత మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడి ఏటీఎం కార్డు మార్చి రూ.49,000/- డ్రా చేయడంతో పాటు, గతంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనియన్ బ్యాంక్ ఏటీఎం వద్ద కూడా ఒకరి కార్డు మార్చి సుమారు రూ.90,600/- కాజేసినట్లు ఒప్పుకున్నాడు. అంతేకా కుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్సార్ కడప జిల్లా వెంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏటీఎం కేంద్రంలో ఇదే తరహాలో కార్డు మార్పిడి చేసి రూ.30,000/- నగదును అక్రమంగా డ్రా చేసినట్లు వెల్లడించాడు. అలాగే నిజామాబాద్ జిల్లా పరిధిలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేని ఒక వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని, ఆమె ఏటీఎం కార్డు ద్వారా ర.10,000/- నగదును అక్రమంగా ఉపసంహరించుకున్నట్లు విచారణలో అంగీకరించాడు. సీపాల ఈశ్వరయ్య ఏ ఈశ్వర్ ఏ శివ (30 సంవత్సరాలు), తండ్రి: పాపన్న, వృత్తి: రాపిడో బైక్ డ్రైవర్, స్వస్థలం: ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్. ప్రస్తుతం గచ్చిబౌలి, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు.నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నవి:1. నగదు -- రూ.46,000/-, 2. మొబైల్ ఫోన్ 3 ఏటీఎం గ్లోబల్ కార్డ్ నిందితుడు సీపాల ఈశ్వరయ్యపై గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు, రామాయంపేట్ పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, జనగాం పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, షాబాద్ పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, అలాగే రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీస్ స్టేషన్‌లో 1 కేసు నమోదైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ తెలిపారు.ఈ అంతర్రాష్ట్ర ఏటీఎం మోసాల కేసును అత్యంత చాకచక్యంగా, వేగంగా ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని కామారెడ్డి జిల్లా ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో మరియు నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రమన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సీసీఎస్ ఎస్ఐ ఎం.డి. ఉస్మాన్ గార్లతో పాటు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ మరియు సీసీఎస్ సిబ్బంది శ్రావణ్, శ్రీకాంత్, రాజవీరు, జి. లక్ష్మీకాంత్, రవి, చేతన్ మరియు ఐటీ కోర్ టీమ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ వారి అద్భుత ప్రతిభకు గాను ప్రత్యేకంగా ప్రశంసించారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న కో లివింగ్ సెంటర్స్

**నీలగిరి వార్తా మేడ్చల్ జిల్లా జూన్ 15 సోమవారం**

హైదరాబాద్ నగరంలో ఐటీ రంగం విస్తరిస్తున్న కొద్దీ యువత జీవనశైలిలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఇందులో భాగంగానే నగరంలో 'కో-లివింగ్' (సహ-నివాస) సంస్కృతి అనూహ్యంగా పుంజుకుంటోంది ఒకప్పుడు కేవలం ఉద్యోగులు, విద్యార్థులు తమ ఖర్చులను తగ్గించుకోవడానికి గదులను పంచుకునే పద్ధతిగా ప్రారంభమైన ఈ విధానం, నేడు యువతీ యువకులు పెళ్లి కాకుండానే ఒకే ఫ్లాట్లో లేదా గదిలో కలిసి ఉండే సరికొత్త ట్రెండ్కు వేదికగా మారుతోంది. ముఖ్యంగా కోవిడ్ తదనంతర పరిస్థితులు, కార్పొరేట్ ఐటీ సంస్థలు ప్రవేశపెట్టిన హైబ్రిడ్ పని విధానం ఈ కో-లివింగ్ హాస్టళ్ల డిమాండ్ను అమాంతం పెంచేశాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు రూ. 4 వేల కోట్లుగా ఉన్న ఈ వ్యవస్థీకృత మార్కెట్లో ఒక్క హైదరాబాద్ వాటానే సుమారు రూ. 750 కోట్లుగా ఉండటం గమనార్హం. నగరంలోని ఐటీ కారిడార్, కూకట్పల్లి వంటి ప్రధాన ప్రాంతాలలో 400కు పైగా కో-లివింగ్ హాస్టళ్లు వెలిశాయి. వీటిలో ప్రస్తుతం 70 వేల మందికి పైగా నివసిస్తున్నారు. సాధారణ వర్కింగ్ హాస్టళ్లతో పోలిస్తే ఈ కో-లివింగ్ స్పేస్లలో స్వేచ్ఛా వాతావరణం, మెరుగైన ప్రైవసీ లభిస్తుండటంతో యువత వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ డబుల్, ట్రిపుల్ బెడ్రూమ్ ఫ్లాట్ల తరహా సదుపాయాలు ఉంటాయి. బెడ్రూమ్లు ఎవరికి వారు ప్రత్యేకంగా ఉన్నప్పటికీ.. లివింగ్ రూమ్, కిచెన్, డైనింగ్, జిమ్, గేమింగ్ ఏరియా వంటివాటిని ఉమ్మడిగా వాడుకుంటారు. ఈ వసతుల కోసం ఒక్కొక్కరు నెలకు రూ. 12 వేల నుంచి రూ. 25 వేల వరకు చెల్లించడానికి కూడా వెనుకాడటం లేదు ఈ కో-లివింగ్ హాస్టళ్లలో నివసిస్తున్న వారిలో అత్యధికంగా 60 నుంచి 70 శాతం మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారే కాగా, మిగిలిన 30 నుంచి 40 శాతం మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత ఉంటున్నారు. ఒంటరితనానికి దూరంగా, ఒత్తిడి లేని జీవితాన్ని గడపడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతున్నాయని యువత అభిప్రాయపడుతోంది. పూర్తి భద్రత, సీసీటీవీ నిఘా, ప్రొఫెషనల్ క్లీనింగ్ సేవలు ఉండటం వల్ల ముగ్గురు నలుగురు కలిసి విడిగా అపార్ట్మెంట్ అద్దెకు తీసుకునే కంటే ఇదే సురక్షితమైన మార్గమని భావిస్తున్నారు అయితే, ఈ ఆరోగ్యకరమైన కో-లివింగ్ కాస్తా క్రమంగా హద్దులు దాటి, పెళ్లి కాకుండానే అన్ని రకాలుగా కలిసి ఉండే 'సహజీవన (లివిన్ రిలేషన్షిప్)' సంస్కృతికి దారితీస్తోంది. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, మనసులు కలిసినప్పుడు కలిసి ఉండటంలో తప్పేముందని ఆధునిక యువత వాదిస్తోంది. పొరపచ్చాలు వస్తే పెళ్లయిన వారు విడాకులు తీసుకున్నట్లే, తాము కూడా బ్రేకప్ చెప్పుకుని విడిపోతామని చాలా మంది యువతీ యువకులు చాలా తేలికగా చెప్తున్నారు ఇలాంటి పద్ధతులను భారతీయ సమాజం, తల్లిదండ్రులు, సంప్రదాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యువత తాము రూమ్మేట్స్తో కలిసి ఉంటున్నామని తల్లిదండ్రులను నమ్మిస్తూ, తెరవెనుక సహజీవనం సాగిస్తున్న ఉదంతాలు అనేకం వెలుగుచూస్తున్నాయి. ఇది కేవలం పాశ్చాత్య సంస్కృతి అనుకరణ మాత్రమేనని, మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు కుటుంబ వ్యవస్థల ఉనికికే ముప్పని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్వేచ్ఛా సంస్కృతి కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా తీవ్రమైన సామాజిక సమస్యలకు కారణమవుతోంది. కొన్ని చోట్ల ఈ కో-లివింగ్ ఫ్లాట్లు ఆల్కహాల్, డ్రగ్స్ వంటి విచ్చలవిడితనానికి కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. మరికొన్ని సందర్భాల్లో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సాకుగా చూపి బ్లాక్మెయిలింగ్కు పాల్పడటం, నమ్మించి మోసం చేయడం వంటి నేరాలు కూడా చోటుచేసుకుంటున్నాయి చివరికి ఈ సహజీవన సంబంధాలు విఫలమైనప్పుడు, ఇగో సమస్యలు లేదా విభేదాలు తలెత్తినప్పుడు ఒకరిపై ఒకరు పోలీసు కేసులు పెట్టుకోవడం పరిపాటిగా మారింది. ఐటీ కారిడార్ పరిధిలో ఇటీవల కాలంలో నమోదవుతున్న కేసుల్లో ఇటువంటి లివిన్ రిలేషన్షిప్ గొడవలే ఎక్కువగా ఉంటున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్రమైన నైతిక, సామాజిక సంక్షోభం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు




# ఆసిఫాబాద్ జిల్లాకు బీర్ ఎస్ నేత కవిత రాక

**ఆసిఫాబాద్: నీలగిరి వార్తా**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత హాజరవుతారని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు కిర్మిల్ల వినోద్ తెలిపారు. సోమవారం ఉదయం పది గంటల ముప్పై నిమిషాలకు పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అడవి తనిఖీ స్థావరం నుంచి ప్రజా ర్యాలీ ప్రారంభమై గాంధీ చౌక్, వివేకానంద చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా కొమరం భీం చౌక్ వరకు సాగుతుంది. మహనీయులందరికీ పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీ గుండి రోడ్డులో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయానికి చేరుకుంటుంది. అక్కడ పార్టీ జెండా ఆవిష్కరించిన తర్వాత కార్యాలయాన్ని ప్రారంభిస్తామని కిర్మిల్ల వినోద్ వివరించారు. అనంతరం జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆసిఫాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ పరిశీలకులు, మాజీ మంత్రి బొడ జనార్ధన్, బోథ్ మాజీ శాసన సభ్యులు రాథోడ్ బాబురావు, పలువురు నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుర్గం శ్యామ్ రావు, రామ్ ప్రసాద్ గౌడ్ సాయి, మైనొద్దిన్, ఆత్రం వినోద్, తిరుపతి, శ్రీనివాస్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షురాలిగా డా. శరణ్య యాదవ్.



Dr. శరణ్య యాదవ్
అధ్యక్షులు



అబ్బు కేశవ రెడ్డి
కార్యదర్శి



T.V. సురేష్ బాబు
కోశాధికారి



**కమాన్ పూర్ నీలగిరి వార్తా జూన్ 15.**

జిల్లా మాజీ గవర్నర్ డా. విజయ రేకులపల్లి గారిచే జూన్ 21న ప్రమాణ స్వీకారం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రస్తుత అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ పదవీ కాలం జూన్ 30తో ముగియనుంది. 2025--2026 సంవత్సరంలో ఆయన నాయకత్వంలో క్లబ్ నిర్వహించిన విశిష్ట సేవా కార్యక్రమాలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజ్ అయిన హంగర్ రిలీఫ్ (ఆకలి నివారణ కార్యక్రమాలు) విభాగానికి జిల్లా క్యాబినెట్ చైర్పర్సన్గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా 2026--2027 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ఎన్నికలు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జోన్ చైర్మన్ భాస్కర్ రావు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించగా, క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా డా. శరణ్య యాదవ్ను నూతన అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా టీవీ సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్లుగా దుబ్బాక సత్యరెడ్డి, బుద్ధర్తి బుచ్చన్న పటేల్, , ఎల్ సి ఐ ఎఫ్ గ్లోబల్ కాస్ కోఆర్డినేటర్గా మొల్మూరి శ్రీనివాస్, ఐ విజన్ ఒ పర్మినెంట్ ప్రాజెక్ట్ సర్వీస్ చైర్పర్సన్గా గంట వెంకట రమణ రెడ్డి, ఫ్యామిలీ ఒ ఉమెన్ కోఆర్డినేటర్గా మర్రి శరణ్య, క్లబ్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్గా మాచర్ల లావణ్య, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ కోఆర్డినేటర్గా పట్నం వసుంధర, అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్గా ప్రీతి, స్కూల్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్గా జి. సత్యనారాయణ, ఫార్మర్ సపోర్ట్ యాక్టివిటీ కోఆర్డినేటర్గా గుండా శ్రీనివాస్, క్లబ్ సర్వీస్ కోఆర్డినేటర్ కొప్పుల శ్రీపాద రావు, క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్ మారుపాక సాగర్, పర్యావరణ యాక్టివిటీస్ చైర్ పర్సన్ చింతిరెడ్డి సదారెడ్డి, అవేర్నెస్ ప్రోగ్రామ్ ఇంచార్జి కొట్టె రాజ్కుమార్, మెంబర్షిప్ కోఆర్డినేటర్గా దొడ్ల శ్రీనివాస్లను ఎన్నుకోవడం జరిగింది. బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా మిరియాల రాజిరెడ్డి, కేఎన్ చారి, వనం రామచందర్ రావు, దొంతుల సాయికృష్ణ, పుల్లెల సురేష్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి, కాటం సత్యం, ఇ.సత్యనారాయణ, ఎల్లంకి రామారావు, బెల్లం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూన్ 21న సెంటినరీకాలనీలోనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో సాయత్రం 6గంటలకు జిల్లా మాజీ గవర్నర్ డా. విజయ రేకులపల్లి గారిచే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన నాయకులు, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ సమాజ సేవలో ముందుంటుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు లయన్స్ క్లబ్లో చేరి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో 2026--2027 సంవత్సరంలో క్లబ్ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అలాగే ఈసారి క్లబ్ లో మహిళకు ప్రత్యేక చోటు కల్పించినందున అందరం కలిసి మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# చెట్టుకిందె నిద్రలోవృద్ధురాలు మృతి

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి జూన్ 15:**

గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నే చెరువు ప్రాంతంలో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గట్టుప్పల్కు చెందిన మునుకుంట్ల ఈశ్వరమ్మ (73) మతిస్థిమితం సరిగా లేక గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో వెల్మకన్నే గ్రామం నుంచి మండల కేంద్రానికి వస్తుండగా మార్గమధ్యలో ఓ చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటూ నిద్రపోయారు. అయితే నిద్రలోనే ఆమె అకాల మరణం చెందినట్లు తెలుస్తోంది. ఉదయం గమనించిన స్థానిక రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యుడు మునుకుంట్ల సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.




# నిఘా పటిష్టం.. అక్రమాలకు అడ్డుకట్ట -- బి. విజయేందర్ ప్రత్యేక గుర్తింపు

"డ్యూటీ ప్రధానం" నినాదంతో ముందుకు.. ప్రజాదరణ పొందుతున్న సీనియర్ ఇన్స్పెక్టర్...

క్రమశిక్షణకు చిరునామా.. సింగరేణిలో బి. విజయేందర్ సత్తా...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తా జూన్: 15**

మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో సీనియర్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన బి. విజయేందర్ కొద్ది కాలంలోనే ఉద్యోగులు, భద్రతా సిబ్బంది మరియు ప్రజల మన్ననలు పొందుతున్నారు. విధుల్లో చేరిన నాటి నుంచి ఏరియాలో దొంగతనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, అనేక అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తూ తనదైన ముద్ర వేశారు. "సేవే మార్గం -- డ్యూటీ ప్రధానం" అనే నినాదంతో పనిచేస్తున్న విజయేందర్, నిఘా వ్యవస్థను పటిష్టం చేసి చోరీలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో సానుకూలంగా మెలుగుతూ, వారిని ఇబ్బంది పెట్టకుండా విధులు నిర్వహిస్తుండటంతో సిబ్బందిలో మంచి పేరు సంపాదించుకున్నారు. భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్న ఆయన, పైఅధికారుల ప్రశంసలు కూడా అందుకుంటున్నారు. మణుగూరుకు ఇలాంటి క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన అధికారి రావడం గర్వకారణమని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, పర్మినెంట్ ఎంప్లాయీ సెక్యూరిటీ సిబ్బంది, యూనియన్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన సేవలు ఇలాగే కొనసాగి సంస్థకు మరింత మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.




# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన బిజెపి సీనియర్ నాయకులు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్తా జూన్ 15 :**

జగిత్యాల జిల్లాలో విద్యాసంస్థల దోపిడిని నిరసిస్తూ జగిత్యాల బిజెపి నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలైన స్కూల్స్, కాలేజీ యజమాన్యాల దోపిడి మితిమీరి పోయిందని అనుమతులు ఉన్న స్కూల్స్ కొన్ని అయితే అనుమతి లేని స్కూళ్లను కూడా నడిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోపిడికి గురి చేస్తున్నారని, ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలలో కనీస వసతులు, పార్కింగ్, ఆట స్థలాలు లేకపోగా ఇరుకు గదుల్లో సామర్థ్యానికి మించి ఎక్కువ మంది విద్యార్థులను కూర్చోబెడుతూ విద్యా బోధన చేస్తున్నారని, విద్యార్థికి అవసరమయ్యే బుక్స్, షూస్, డ్రెస్సెస్ మొదలైన వాటికి అధిక ధరలను నిర్ణయించి తమ పాఠశాలలోనే కొనాలని షరతు విధిస్తున్నారని, ర్యాంకులు మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచడం వల్ల విద్యార్థులు మానసికంగా కృంగుబాటుకు గురవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో అనేక లోపాలున్నప్పటికీ అధికారులు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో చాటుమాటు వ్యవహారాలు సాగించడం వల్ల వారి ఆగడాలను నివారించేవారు లేకుండా పోతున్నారని, ఎదిగే పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఏసీఎస్ రాజు, సీపెల్లి రవీందర్, కౌన్సిలర్ లింగంపేట శ్రీనివాస్, 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఆన్ కార్ సుధాకర్, చీటి చంద్రశేఖర రావు, జువ్వాడి శ్రీకాంత్ రావు, ఠాకూర్ కిషోర్ సింగ్, ఎర్ర శీను, ప్రమోద్ గౌడ్, ఎండి సుమీర్, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం: తోట సత్యం:

**రామడుగు నీలగిరి వార్తా**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల కేంద్రానికి చెందిన యు.ఎస్.ఏ లో స్థిరపడి ఎన్నారై తోట సత్యం రామడుగు గ్రామానికి చెందినవారు. ఎవరైనా ఆర్థికంగా చితికిపోయి అనారోగ్యంతో బాధపడుతున్న వీరు దామరి మల్లవ్వ కూన అంజవ్వ ఉత్తం నాంపల్లి లోకంజురాములు వేముల గంగమ్మ వేముల భాగ్య మామిడి పద్మ మహమ్మద్ సనా ఈగ నరసయ్య వీరు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరు సముద్రాల శ్రీనివాస్ కు తెలుపగా వారు వెంటనే తోట సత్యం కు తెలియజేశారు. తోట సత్యం వెంటనే స్పందించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస్ చందా అనిల్ కర్నే శ్రీనివాస్ అశోక్ వీరి చేతుల మీదుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సోమవారం అందజేశారు. మా మాట మన్నించి మాకు సహాయం చేసినందుకు తోట సత్యం కు ధన్యవాదాలు తెలియజేశారు.



# అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించండి

**నీలగిరి వార్త షాద్ నగర్ ప్రతినిధి**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగాడ్డి జిల్లా 12వ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్షాద్ నగర్: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లను డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం నిర్మించి వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడు షాద్నగర్ పట్టణంలోని యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా 12 వ మహాసభలకు హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భూమిలేని పేదలకు సంవత్సరానికి 12,000 ఇవ్వాలని రైతుబంధు పూర్తిస్థాయిలో వేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం గడ్చిన 12 సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని పోరాటాలకు సమయసం చేయడం కోసం కార్మిక కర్షిక మైత్రితో ఈ యొక్క బీజేపీ ప్రభుత్వం 29 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చి కార్మిక వ్యతిరేక విధానా లను అవలంబిస్తా ఉంది రైతందానికి వ్యతిరేకంగా రైతు చట్టాలను తీసుకొచ్చి రైతుల మెడలకు ఉరితాలుగా బిగిస్తున్న బిజెపి విధానానికి వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలని ఉపాధి హామీ కూలీలను పని దినాలను తగ్గిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తూ వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకకుండా కార్పొరేట్లకు ఊ డిగము చేసే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తా ఉండండి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా 14 రకాల సరుకులను ఇవ్వాలని గ్యాస్ సిలిండర్ పెట్రోలు నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని ఆ విధంగా ప్రజలను ప్రభుత్వంపై పోరాటం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్నద్ధం చేయాలన్నారు చేయాలని ఆయన ప్రజలు రైతు కార్మిక వ్యవసాయ కూలీల ప్రజా సమస్యల పైన రానున్న రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని కార్మికులను కూలీలను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వహించే పనుల్లో ఉందని జులై ఒకటో తేదీన పెద్ద ఎత్తున పోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మా మహాసభలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ మాట్లాడారు అనంతరం



మండల ప్రతినిధులు చర్చలు జరిపి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కందుకూరి జగన్ అంజయ్య ఉపాధ్యక్షులుగా శ్రీనునాయక్, బేకరీ అంజయ్య, బి శివ, సహాయ కార్యదర్శిగా సిహెచ్ జంగయ్య, శ్యాంసుందర్ కుమార్, కమిటీ సభ్యులుగా కాళ్ల జంగయ్య, బీజాని అజయ్, బస్సు ఆవుల యాదయ్య, కాపురం దయ్యాల గణేష్, కావాలి జగన్, సిహెచ్ పుష్ప, సత్యం కావాలింజనేయులు, ఏ రవి, పి నరసింహ, సైదమ్మ అంబేద్కర్ దేవయాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లాప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బాక రామచందర్, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస్ ఆవాజ్ నాయకులు మహమ్మద్ బాబు రాజు ఏటూరి కురుమయ్య మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పోతన ధనలక్ష్మి ఆధ్వర్యంలో రూబిక్స్ క్యూబ్ కాంపిటేషన్ ..

### ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్..

### కార్యక్రమం కి సహకరించిన ఎస్.శ్రీనివాస్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని డివైన్ హోమ్స్ క్లబ్ లో సుమారు 70 మంది విద్యార్థులతో కలిసి రూబిక్స్ క్యూబ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ రూబిక్స్ క్యూబ్ లాంటి పోటీలో విద్యార్థులు సమయస్ఫూర్తి సమస్య పరిష్కారా నైపుణ్యం, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతోపాటు ఇలాంటి మేధావులు కార్యక్రమం లో చురుకుగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఎంతో చురుకుగా పోటీలో పాల్గొనడం జరిగింది, చూస్తూ ఉండగా సెకండ్లలో క్యూబిక్ గేమ్ ని గెలుపొందడం ఎంతో మందికి ఆశ్చర్య పరిచింది. ఇంత చిన్న వయసులోనే పిల్లలకి రూబిక్స్ క్యూబ్ గేమ్ నేర్పించడంలో హిమజ ఎంతో శ్రద్ధ పెట్టి నేరిపించిందో పిల్లలని చూస్తేనే తెలుస్తుంది వాళ్ళ ఆడే ఆట తీరుని. ఇలాగే పెద్దల సపోర్ట్ ఉంటే తను ఇంకో ఎన్నో విజయాలు మన దేశానికి తీసుకొస్తాదని వాళ్ళ తల్లిదండ్రులు తోటి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో మిరియాల ప్రీతమ్ ప్రత్యేకంగా అభినందించారు, పోటీలో అనంతరం విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాము అని నిర్వాహకులు తెలిపారు.






## మాదారం గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తాం

### గ్రామంలో ఏలాంటి సమస్యలకు తావు లేకుండా కష్టపడి పని చేస్తాం

### మాదారం గ్రామ సర్పంచ్ యం. లావణ్య ప్రభు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని మాదారం గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామంలో ఎలాంటి కొలతలు లేకుండా ప్రతి సమస్యను తీర్చే విధంగా చూస్తామని గ్రామ సర్పంచ్ యం లావణ్య ప్రభు తెలిపారు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు వేయడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు అదే విధంగా ఇప్పటికే 10 లక్షల రూపాయలతో డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఇప్పటికి 70% పని పూర్తయిందని మిగతా 30% పనిని త్వరగా పూర్తి చేసి డ్వాక్రా మహిళా భవనాన్ని పూర్తిచేస్తామని మహిళలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని ఆ భవనంతో గ్రామంలో ఉండే మహిళలకు ఎంతో ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు అదేవిధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పని ప్రారంభించామని ఇప్పటికే పిల్లర్స్ వరకు పూర్తి అయ్యే విధంగా పని జరుగుతుందని త్వరలోనే గ్రామపంచాయతీ భవనాన్ని కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ ఎం లావణ్య ప్రభు. అదేవిధంగా కార్యవర్గంతో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్తామని గ్రామంలో నీటి సమస్య అదే విధంగా వీధిలైట్లు సమస్యలు లేకుండా ఎల్లవేళలా కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు మరిన్ని పథకాలు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాములమ్మ అనంతయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శి, విశ్వనాథం, వార్డు మెంబర్లు ఎం సంగీత, నాగేష్, శేఖర్, బక్కమ్మ, భాగయ్య, యాదయ్య, యాదమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

సోమవారంరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా వారి అధికారిక నివాసం అయిన మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ పుట్టిన రోజు వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి, లేబర్ సెల్ నాయకులు, నాయకురాలు నల్ల సంజీవ రెడ్డి,వీరమల్ల వీరేందర్ గౌడ్, వుయ్యూరు శ్రీదేవి, ముద్దంగుల తిరుపతి, మాదిరెడ్డి మోహన్ రెడ్డి, వుయ్యూరు రామారావు తదితరులు పాల్గొని వారికి గజమాల వేసి, శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్చం లు అందించి జన్మ దిన శు భాకాంక్షలు తెలియజేశారు.



## ఇజ్జత్‌నగర్ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్లక్ష్య కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి..

### టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఇజ్జత్‌నగర్ కాలనీలో రోడ్డు నిర్మాణం పేరుతో ఉన్న రహదారిని పూర్తిగా పగలగొట్టి 20 రోజులు గడిచినా ఇప్పటి వరకు కొత్త రోడ్డు వేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ మండిపడ్డారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజల ఇబ్బందులను పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. రోడ్డు పగలగొట్టిన తర్వాత పనులను మధ్యలోనే వదిలేయడంతో కాలనీవాసులు నిత్యం దుమ్ము, ధూళి, గుంతలు, డ్రైనేజీ మెన్ వాల్స్ పగిలిపోవడంతో డ్రైనేజీ రోడ్డుపై పారుతుంది భరించలేని దుర్వాసనతో దోమలు ఈగలు బురదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఇంటి లోపలికి వెళ్లే పరిస్థితి లేక కనీసం 50 కుటుంబాలు రోడ్డు పాల్ అయ్యే పరిస్థితి ఏర్పడ్డది. అసలుకు అధికారులు ఉన్నారా మున్సిపల్ అధికారులు ఉన్నారా లేదా పాలకులు ఉన్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి ప్రమాదాలకు కారణమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టే పనుల్లో ఇలాంటి నిర్లక్ష్యం సహించరానిదని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అధికారుల కార్యాలయాల ముట్టడి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తామని టి. రామకృష్ణ హెచ్చరించారు.



## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి

**మంత్రాలయం,జూన్ 15 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అమావాస్య సందర్భంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట మంత్రాలయం టిడిపి మండల అధ్యక్షులు పన్నాగ స్వామి, అమర్నాథ్ రెడ్డి, ఎస్సై మల్లికార్జున, వటెప్ప నరసింహ, విజయరామిరెడ్డి, సున్నం రామకృష్ణ,గబ్బురు చిన్న బీమా, హనుమంతు, యోబు, భీమేష్, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఐ.పంగిడి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం: జనసేన నాయకుడు డి.ఎన్.ఎల్. ప్రసాద్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని జనసేన పార్టీ నియోజవర్గ నాయకుడు తూ. గో.జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు డి.ఎ.ల్. ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో ఆయన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి, గ్రామ సమస్యలపై ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఐ.పంగిడి గ్రామంలో అత్యంత అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పలు కీలక డిమాండ్లను కలెక్టర్ ముందు ఉంచారు: గ్రామంలో సరైన స్మశాన వాటిక లేకపోవడం వల్ల ప్రజలు అంతిమ సంస్కారాల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆధునిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని  గ్రామస్తుల మానసిక ఉల్లాసానికి, పిల్లల వినోదం కోసం గ్రామంలో ఒక సుందరమైన పార్కును అభివృద్ధి చేయాలని స్థానిక కార్మికులు, పేద ప్రజల వైద్య అవసరాలను తీర్చడం కోసం ఐ.పంగిడి గ్రామానికి వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్‌ను మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ సమస్యలపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రసాద్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.




# త్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన శ్రీ జి.ఎస్. రావు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కేశవరపు సూర్య భార్గవి నూజివీడు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించి ప్రతిభ చాటింది. ఈ నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గం  వైసిపి ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు సూర్య భార్గవి స్వగృహానికి విచ్చేసి సూర్య భార్గవి అభినందించి ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, మాజీ సర్పంచ్ తిరిగిపల్లి వెంకట్రావు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# లక్ష్యాల సాధనే ధ్యేయంగా గ్రామపంచాయతీల అభివృద్ధి: ఎంపీపీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) సిద్ధం కావాలని కొవ్వూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కాకర్ల సత్యనారాయణ(నారాయుడు) పిలుపునిచ్చారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు సచివాలయ సిబ్బందికి నిర్వహించిన ఒక్కరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ?ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలే లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘాలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు  బొంత వెంకటలక్ష్మి, ఇంచార్జ్ ఎంపీడీవో వి.వి.ఎస్. చౌదరి, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ రావు, మండలంలోని ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు మరియు వీఓఏలు పాల్గొన్నారు



# పట్టణంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' స్వయంగా డ్రైన్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే





**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు  కొవ్వూరు పట్టణంలోని 6, 7వ వార్డులలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులలోని డ్రైన్ల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన విషయాలలో అలసత్వాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు.?వార్డు పర్యటనలో భాగంగా డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తను ఎమ్మెల్యే స్వయంగా తొలగించి శుభ్రపరిచారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి దగ్గరుండి డ్రైన్ల శుభ్రపరిచే పనులను నిర్వహించారు. అనంతరం వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, రోడ్లు, డ్రైన్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ?ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడమే లక్ష్యంగా పట్టణంలో పారిశుద్ధ్య శుభ్రత కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా ప్రతినిధిగా కార్యాలయాలకు పరిమితం కాకుండా నిరంతరం ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేయడమే తన విధానమని ఆయన పేర్కొన్నారు.?ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కూటమి నాయకులు కంఠమణి రామకృష్ణ, సూరపని చిన్ని, పిల్లలమర్రి మురళీ కృష్ణ, నాళం శ్రీనివాస్, శివ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రధానం.

**వోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రధానం.**

**హాజరైన ఎమ్మెల్సీ మదుసూదనా చారి,ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. హనుమకొండ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని ధ్యానమంటపంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు అధ్యక్షతన 2026 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, 80 సంవత్సరాలు దాటిన వారికి సహస్ర చంద్ర దర్శన పురస్కారాలు, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు స్త్రీ శక్తి పురస్కారాలు ప్రధానం చేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శా న న న భా వ తి, శా న న మం డ లి లో టిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా అతిథులు,నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక బద్ధంగా ఆ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహతో ముందుకు సాగాలని హితువు పలికారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిభా పురస్కారాలు అందజేయడం శు భపరిణామం అని, ఇందుకు గాను అవసరమైతే నా వంతు సహకారం కూడా రాబోయే కాలంలో అందిస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్సీ మధుసూదనా చారిని,ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వోపా రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి,రాష్ట్ర సలహాదారులు చొల్లేటి కృష్ణమాచార్యులు,రాష్ట్ర కో కన్వీనర్ కట్ట విష్ణువర్ధన్,అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం బిక్షపతి,ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు,డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, మారేడోజు సదానందచారి,జల్లిపల్లి పెంటయ్య చారి,డాక్టర్ అనసూరి చంద్రమౌళి,డాక్టర్ పొలాస రమేష్,మట్టెవాడ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస చారి,యుగేందర్, రావులకొలను రామ మూర్తి,సంగోజు రవి, శ్రీరామోజు నాగసోమేశ్వర చారి, రాగి రవీందర్, పొన్నోజు ప్రవీణ్,వీణవంక సదానందం,పెందోట సురేష్ కుమార్, మహారాజు భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ సాగుకి చీడ పీడ బెడదలు ఉండవు

**-ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దీర్ఘకాలం ఆదాయం పొందవచ్చు**

**-ఖానాపూర్ లో పామాయిల్ మొక్కలు నాటిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిది**

పామాయిల్ సాగుకి చీడ పీడ బెడదలు ఉండవని, ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దీర్ఘకాలం ఆదా యం పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మంథని మండలం లోని ఖానాపూర్ గ్రామంలోని నెత్తుట్ల మల్లయ్య తోటలో 4.20 ఎకరాలలో పామాయిల్ మొక్కలను సోమవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ నాటారు. తదుపరి ఉద్యానవన సబ్సిడీ పొందిన డ్రాగన్ ఫ్రూట్ ,బొప్పాయి,కూరగాయ తోటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉద్యాన శాఖ ద్వారా పామాయిల్ సాగు, ఇంకా ఇతర ఉద్యాన పంటల సాగు విధానాలు, బిందుసేద్య పరికరాలు వంటి ప్రభుత్వ పథకాలపై రాయితీ కలదన్నారు. ఒక ఎకరానికి 50 నుండి 57 పామాయిల్ మొక్కలు నాటుకోవచ్చన్నారు. నూనె గింజల పంటల్లో కెల్లా పామాయిల్ ఎక్కువ దిగుబడినిస్తూ, పామ్ ఆయిల్ పంట సంవత్సరానికి ఎకరానికి సుమారు రూ. 1,20,000/- వరకు ఆదాయం పొంద వచ్చునన్నారు. రైతులు పండించిన పంట, పామాయిల్ కంపెనీల ద్వారా ప్రభుత్వం నిర్ణయించబడిన ధరకు కొనుగోలు చేసిన 7 రోజుల వ్యవధిలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయబడుతూ ప్రతి నెల స్థిరమైన ఆదాయం పొందుతున్నారని తెలిపారు. పామాయిల్ గెలల ధర ప్రస్తుతం ఈ నెల మెట్రిక్ టన్ను కి రూ 23,852/- ఉందని రైతులు పామాయిల్ సాగుకి ముందుకు రావాలని కోరారు. ఒక్క పామాయిల్ మొక్కకి కేవలం 20 రూపాయలు చెల్లించి, ఒక ఎకరం కైతే రూపాయలు1140/- చెల్లించి దరఖాస్తు చేసుకోవలన్నారు. పామాయిల్ సాగు మూడున్నర సంవత్సరాల తర్వాత దిగుబడి వస్తుందని ఒక్కో మొక్కకు దాదాపుగా 9 మీటర్ల దూరం ఉంటుందని మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో



కూరగాయలు, పత్తి, మొక్కజొన్న, పసుపు, అరటి కోకోవా వంటివి అన్ని రకాల అంతర పంటలు వేసి అదనపు ఆదాయం పొందవచ్చునని సూచించారు. పామాయిల్ మొక్కలు నాటుకున్నందుకు నాలుగు సంవత్సరాల వరకు ఉద్యాన శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రూపాయలు 4200/- రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం ద్వారా రైతులకు బిందు సేద్య పరికరాల పైన ఎస్సీ ఎస్టీ రైతులకు 90% బీసీ రైతులకు 80% ఓసి రైతులకు 70% రాయితీ ఉద్యాన శాఖ ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన శాఖ పండ్లు పూల సుగంధ ద్రవ్య సాగు ప్రోత్సాహానికి 50 శాతం సబ్సిడీ కల్పిస్తుందన్నారు. కూరగాయల నారు, వెదురు మొక్కలు 100% రాయతీ తో ఇవ్వడం జరుగుతుందని దరఖాస్తు చేసుకునే వారు ఆళ్ల రాజశేఖర్ ఉద్యాన విస్తరణ అధికారి మంథని డివిజన్ 9908387065 నంబర్ని సంప్రదించి దరఖాస్తూ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డివిజన్ అధికారిని ఎ. జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజశేఖర్, డ్రిప్పు కంపెనీ సిబ్బంది తిరుమల, పామాయిల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి,పామాయిల్ కూరగాయల రైతులు పాల్గొన్నారు.

# రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

## కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్

**నీలగిరి వార్త కరీంనగర్**

బడి బాటలో మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 49వ డివిజన్లోని కురుమవాడలో గల ప్రభుత్వ రాంనగర్ హై స్కూల్ ప్రారంభ దినం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు ఈరోజు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనిఉపాధ్యాయులను కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో పాఠశాలలో ఆరో ప్లాంటును, మరుగుదొడ్లను నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు భద్రయ్య , టీచర్లు నాగేశ్వరరావు, చంద్రకళ శోభారాణి రమాదేవి ప్రభాకర్ రెడ్డి మంజుల గాయత్రీ దేవి తదితరులు టీచర్లు పాల్గొన్నారు.



# 17న మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల అభినందన సత్కారసభ..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 15:**

తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా నియమితులైన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఈ నెల 17వ తేదీన బుధవారం హైదరాబాద్, రవీంద్రభారతిలో అభినందన సత్కార సభ నిర్వహిస్తున్నట్లు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు, ప్రధానకార్యదర్శి పెద్ది పెంటయ్య, కార్యక్రమ కన్వీనర్ మంగళారపు లక్ష్మణ్, కో-కన్వీనర్ ఈసంపెల్లి వెంకన్న తెలిపారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంత రావు, మహిళా కమీషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లకు ఈ సందర్భంగా సత్కారం ఉంటుందన్నారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్సీ దండె విఠల్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. మున్నూరుకాపులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పోతంగల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎమ్మే హకీమ్ ఘనంగా జన్మదిన వేడుకలు.

**కోటగిరి, జూన్ 15, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల్లో టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ జన్మదిన వేడుకలను పొతంగల్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ డాక్టర్ అయినా గాని జల్లపల్లిలో పుట్టిన గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలందించి గ్రామస్తులను నెప్పుందించారు ఎవరైనా వెళ్లి నా సమస్య ఎలా ఉందంటే క్షణాల్లో తీర్చే అతను గొప్పతనాన్ని చాటుకున్నారు రంజాన్ మాసంలో పేదవారికి వివిధ గ్రామాలలో రంజాన్ తోఫాగా బట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో స్కూల్లో కూడా పెట్టే మీన్స్ పిల్లలకు సక్రమంగా చేయటం లేదని ఆయన కూడా తన వంతు ఆర్థిక సాయం అందించారు నేను పుట్టిన గ్రామానికి ఎంత సేవ చేసినా తక్కువనేనని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కోటగిరి టిఆర్ఎస్ నాయకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయించాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కే బాపురావు**

**- జిల్లా కలెక్టర్ కు వినతి**

**నీలగిరి వార్త**

కరీంనగర్ జూన్ 15:కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక స్థితిగతులపై జిల్లా కలెక్టర్ కు వివరించి పాఠశాల ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ.. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు



100 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్, భూపతి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము గణేష్, లక్కం సురేష్, కార్యదర్శులు కిరణ్, ఎండి ఖాజా, నాయకులు సుదర్శన్ రెడ్డి, అనిల్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు యోహాన్, దీక్షిత్, గౌతమ్, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోతి రాంపూర్ సెక్టర్ లోఅమ్మ మాట - అంగన్‌వాడీ బాట' ర్యాలీ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 15**

కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతిరాంపూర్ సెక్టార్ పరిధిలోని లక్ష్మి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పునఃప్రారంభాన్ని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు , కార్పొరేటర్లు మాసం గణేష్ , దే వసాని సరస్వతీ సత్యనారాయణ కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీడీఎస్ సిడిపిఓ కవిత మాట్లాడుతూ, నేటి నుండి అంగన్‌వాడీ కేంద్రాలు పునఃప్రారంభమైనట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఆమె స్పష్టం చేశారు. కేంద్రాల్లో ప్రవేశపెట్టిన కొత్త ప్రీ-స్కూల్ కరికులమ్, లభిస్తున్న మౌలిక సదుపాయాలు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడి ప్రీ-స్కూల్ యాక్టివిటీస్ ద్వారా పిల్లల్లో మేధోశక్తి పెరగడమే కాకుండా, మంచి అలవాట్లు, తోటి పిల్లలతో కలిసిమెలిసి ఉండే గుణం అలవడుతుంది." అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి - సత్యనారాయణ, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో కొత్తగా పిల్లల నమోదు (అడ్మిషన్లు) పెంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి అద్భుతమైన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విద్యారంభ సర్టిఫికెట్ల పంపిణీకార్యక్రమం ముగింపులో భాగంగా, అంగన్‌వాడీ విద్యను పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలల్లో చేరడానికి సిద్ధంగా ఉన్న 5 ప్లస్ (5ం) సంవత్సరాల పిల్లలకు ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా 'విద్యారంభ



సర్టిఫికెట్లను' పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ కవితతో పాటు, కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి - సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్. అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆర్పీలు, ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్‌కు 'టీఎస్‌జేయూ' వినతిపత్రం**

**- నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 15.**

ర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. అనిల్ కుమార్ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా టీ. అనిల్ కుమార్,జిల్లా అధ్యక్షుడు వేల్పులశ్రీనివాస్ మాట్లాడూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోగతంలోజర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎన్ఓసీలు మంజూరు చేయలేదని తెలిపారు. వెంటనే ఎన్ఓసీలు జారీ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు సంపత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సురేష్, కోశాధికారి సూదుల వెంకటరమణ ,ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, జాయింట్ సెక్రటరీలు సతీష్, ఆవుల సుధాకర్, ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు




పాల్గొన్నారు. ?నూతన కార్యవర్గ ఎన్నిక,ఇటీవల నిర్వహించిన టీఎస్‌జేయూ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా బొడిగె సురేష్, కోశాధికారిగా సూదుల వెంకటరమణ,ఉపాధ్యక్షుడిగా పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్, జాయింట్ సెక్రెటరీ సతీష్, ఆవుల సుధాకర్, ఈసీ సభ్యుడిగా చింతం వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

# కోటగిరి మండల కేంద్రంలోలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో నుండి అఖండ హరినామ సప్త సమాప్తి.





**కోటగిరి, జూన్ 15, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విట్టలేశ్వర ఆలయంలో జ్యేష్ట అధికమాస సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్తను సోమవారం నాడు భజన కీర్తనలతో సమాప్తి నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ కట్టు మోహన్ సెట్, కట్టు నాగేష్, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులచే వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కారులకు సత్కరించారు వారికి అందించారు ఈరోజు ఆఖరి రోజున సప్త సమాప్తి సందర్భంగా సాయంత్రం సమయంలో గావు పల్లకి ద్వారా పాండురంగని పాథకలతో గ్రామం మొత్తం ముత్తయిదువాలు మంగళ హారతులతో తలపై నీటి కడవలతో గావ్ పర్ దక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కర్లు, భక్తులు, శ్రీ విట్టలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వగరూరు రిజర్వాయర్ ను పరిశీలించిన... పాలకుర్తి తిక్కారెడ్డి

**మంత్రాలయం,జూన్ 15 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు రిజర్వాయర్ కు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున వర్షం నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో రిజర్వాయర్ కట్టకు రెండు మూడు చోట్ల గండి పడింది. విషయం తెలుసుకున్న టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి వగరూరు రిజర్వాయర్ దగ్గరకు చేరుకొని పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.వెంటనే గండి పూడ్చి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎల్లెల్సీ అధికారుకు సూచించారు. ప్రభుత్వ పెద్దలతో మరియు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడుతో చర్చించి వగరూరు రిజర్వాయర్ కు శాశ్వత పరిష్కారం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల టిడిపి అధ్యక్షులు పన్నాగ వెంకటేష్ స్వామి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి జూన్ 15..**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వికలాంగులకి, వృద్ధులకు పులిహార పంపిణీ చేశారు....ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దోస్పాటి శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు,పసుపులేటి ఉపేందర్,చెరుకు రంగయ్య,లింగం వెంకన్న,లింగం శీను,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,కోడి రెక్కల వినోద్,పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కో కో ఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్,గండు జానయ్య,కైలాసపు గోపి,రాయపూడి రోహిత్,తోట వాసు,మన్నె నరేష్,కాసాని సందీప్,గోనెగుంట్ల కోటేశ్వరరావు,గంధం నాగరాజు,కొమ్మూరి నరేష్,అనంతు మనోజ్,ఎర్ర శివ,కాసాని సత్యనారాయణ, కడియాల నరేష్, సమ్మటి శివ గణేష్,మాజీ ఎంపీటీసీ మారుతి సైదులు,౦ని లాల్ పాషా,మహబూబ్ పాషా,బచ్చలకూరి నాగేశ్వరరావు,బచ్చలకూరి సందీప్,షేక్ సైదా,పెద్దపాక ముత్తయ్య,బాలబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు..



## పశువుల దావాఖానాకు వసతులు కల్పించాలి :పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి జూన్ 15...**

నేలకొండపల్లి మండల కేంద్రం లో ఉన్న స్థానిక పశువుల దావాఖానాకు వసతులు కల్పించాలని నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చారు, మండల తహసీల్దార్ గారు స్పందించి సమస్యను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మండలం కేంద్రం లో ఉన్న పశువుల దవాఖానలో పశువుల బోన్ తీయడం వల్ల, పశువుల కు వైద్యం చెయ్యడానికి చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు, తక్షణమే బోన్ ఏర్పాటు చెయ్యాలని కోరారు, కనీస వసతులు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్,మండల అధికారి ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు, పుట్టా సత్యనారాయణ, సయ్యద్ మోహినుద్దీన్, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకటేష్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, కాళంగి వెంకటేశ్వర్లు, కొదమగుండ్ల స్వామీ దాస్,తేజవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని

### వ్యవసాయ అధికారులను ఆదేశించిన




**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వానకాలం సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల విక్రయాలపై క్రమబద్ధీకరణ, నియంత్రణపై కొడంగల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. ఎవరైనా డీలర్లు నిర్దేశించిన వాటి కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు నకిలీ విత్తనాలు, బ్లాక్ మార్కెట్లలో విత్తనాలు, నిషేధిత విత్తనాలు విక్రయించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రైతు బీమ, రైతు భరోసా తదితర పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాల పంపిణీకి సంబంధించి రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా రైతుల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎరువుల, విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధుల, ఇతర శాఖల అధికారులను భాగస్వాములను చేసి రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని పండించేందుకు రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సన్న రకం వరిని సాగుచేసిన వారికి 500 రూపాయలు బోనస్ చెల్లించడం జరుగుతుందని, ఇట్టి విషయంపై రైతుల్లో అవగాహన కల్పించి జిల్లాలో సన్నరకం వరిని సాగు చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

### శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో.

## వైభవంగా ధ్వజస్తంభన ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో మూడు రోజులపాటు జరుపబడునున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం ఉదయం ప్రారంభమైంది. దాతలు శ్రీ జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయకుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్ కుమార్ లు ఆలయానికి మేళతాళాలతో విచ్చేసి అమ్మవారి ఆజ్ఞ తీసుకున్నారు. అనంతరం పూర్వాంగ విధి నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు. నర్వతోభద్ర మండల ఇత్యాది మండలాలు రచించి దేవతాహ్వానం జరిపారు. తరువాత మూలమంత్రానుష్ఠాన హోమాలు, కుటీర హటరీమం జరిపి జలాదివానం చేయడంతో మొదటి రోజు కార్యక్రమం పూర్తయిందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎస్. ఈ ఇరిగేషన్ హరివెంకటరామ ప్రసాద్ తదితరులున్నారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠకు కావలసిన అన్ని ఏర్పాట్లను ఈ.ఓ శ్రీమతి రామల సునీత పర్యవేక్షించారు. సోమవారం కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా॥ బి.శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్ తదితరులతో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు..



### సామాజిక వేత్త మండల పరశురాములు తండ్రి గారైన. మండల రాములు మృతదేహానికి నివాళులు అర్పించిన.

## బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జి కొల్లూరి యోగానంద, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మండల పరుశరాములు, నరసింహారాములు తండ్రిగారైన కీ.శే. మండల రాములు" మృతదేహానికి 42 వడివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బిజెపి రాష్ట్ర సాశీస్కృతిక విభాగం ఇంచార్జి కొల్లూరి యోగానందు, టీఎస్జీవోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదే వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్, బొలుగుడ్డు అనిల్ కుమార్, జీనుక రమేష్, విలాసాగరం శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు గుండు బాబురావు తదితరులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించినారు.



## ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు రంగసాయిపేట కాలనీల అధ్యక్షుడు.

### కర్నే నరేందర్ జన్మదిన వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రంగసాయిపేట కాలనీల అధ్యక్షుడు బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్ 50వ పుట్టినరోజు 43వ డివిజన్ వినాయక నగర్ కాలనీలో ఫ్రీడమ్ పార్కులో మొక్కలు నాటి కేకు కట్ చేసి జన్మదినం వేడుకలు జరుపుకోవడం జరిగినది అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీల గౌరవాధ్యక్షులు రామంజి జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ఎండి ఉల్ఫత్ కోశాధికారి నాగవల్లి శ్రీనివాస్ వినాయక కాలనీ అధ్యక్షుడు సుభాష్ రావు గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్ కోటగిరి వీరన్న తెలంగాణ కాలనీ అధ్యక్షులు పెద్ది ఎల్లయ్య బెస్తన్ చెరువు అధ్యక్షుడు క్రాంతి సత్య సాయి నగర్ కాలనీ అధ్యక్షులు తరగల శ్రీధర్ శ్రీరాం నగర్ కాలనీ అధ్యక్షులు నిమ్మల సదానందం యాదవ్ కాలనీలో పెద్దలు వడ్చర్ల ప్రసాద్ ప్రానాధరావు రంగరాజ్ కుమార్ రాకేష్ మలయాద్రి శ్రీనివాస్ మున్సిపాలిటీ సిబ్బంది కాలనీల మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# దరఖాస్తు దారులు సమర్పించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి.

## బల్దియా అదనపు కమిషనర్ జోనా.

## వివిధ విభాగాలకు చెందిన 85 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దరఖాస్తు దారులు సమర్పించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమిషనర్ తో పాటు వివిధ విభాగాలకు చెంది ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను పరిష్కారనార్థం స్వీకరించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1. టౌన్ ప్లానింగ్......41
2. ఇంజనీరింగ్........24
3. రెవిన్యూ...........07
4. హెల్త్ ఉ శానిటేషన్....10
5. 5. నీటి సరఫరా.....03

.........................

మొత్తం = 85

.........................

ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సి పి రవీందర్ రాడేకర్ పన్నుల అధికారి రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ సెక్రటరీ అనిల్ బాబు హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 15:**

ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ ద్యేయంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది.

## మాజీ ఎం ఎల్ ఏ, ఎన్ వి ఎస్ ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ లో వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్నందుకు గాను మీడియా సమావేశం జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టే విధంగా చర్యలు ఉంటాయని,బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వాన్ని కూడా పడగొట్టిన దాకలాలు లేవని,నరేంద్ర మోడీ ప్రభుత్వంలో స్కిల్ ఇండియా ,మేడిన్ ఇండియా స్వచ్ఛభారత్ డిజిటల్ ఇండియా పరిరక్షణ జాతీయ ఉద్యమాలుగా సాగాయన్నారు. కాంగ్రెస్ లో పలు దేశాలు గుడులపై దాడులు చేస్తే, సంస్కృతిక అభివృద్ధి చేసే విధంగా అయోధ్య, ఎవరు ఊహించని విధంగా పలు కార్యక్రమాలను చేపట్టారని గంగను శుద్ధిచేసి పలు రాష్ట్రాలకు పారే విధంగా అభివృద్ధిని చేసామన్నారు.ఓంకారంతో ప్రారంభమైయ్య యోగాని అంతర్జాతీయ యోగా దినోత్సవం చేసి మోడీ ఉగ్రవాదులను,ఉగ్రవాద స్థానాలను లేకుండా చేసిన వ్యక్తి మోడీ అన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మాణాలు చేపట్టారని25 కోట్లకు పైగా ప్రజలు దారిద్ర రేఖనుండి ఎగువకు వచ్చారని ఆదివాసులు గిరిజనుల కోసం సమ్మక్క సారక్క విశ్వవిద్యాలయం కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించారన్నారు.మామునూరు విమానాశ్రయమానికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం అందిస్తుందని,వరల్డ్ హెరిటేజ్లో వరంగల్ రామప్పని గుర్తించారని వికసిత్



భారత్లో భాగంగా రాష్ట్రంలో ఏ పాలన ఉన్న అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలు పాల్గొనాలని చెప్పిన వ్యక్తి మోడీ ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా మీడియా ఇన్చార్జి దశమంత రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, ప్రోగ్రాం కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్, కుసుమ సతీష్, రత్నం సతీష్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శులు గోకే వెంకటేష్, పోనుగోటి వెంకట్, అంకాల జనార్ధన్, నోముల రతన్, జిల్లా నాయకులు మాచర్ల దీన్ దయాల్, ఎరుకుల రఘునారెడ్డి, మాదాసు రాజు, బైరీ శ్యాంసుందర్, కూచన క్రాంతి కుమార్,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాలు నిండిన బాలికలకు సికేం ప్రస్తుత దావఖానాలో హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచిత సేవలను ప్రారంభించిన.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్, 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

14 సంవత్సరాలు నిండిన బాలికలకు ప్రభుత్వం తరపున అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ సి కె ఎం ప్రసూతి దావఖానాలో ఉచితంగా అందుబాటులో ఉంచి సేవలందిస్తున్నారు, డాక్టర్ ఎల్. దిలీప్ కుమార్ మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో 27వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ పుత్రిక చింతాకుల నైనికకు వ్యాక్సినేషన్ ఇప్పించడం జరిగింది, అనిల్ కుమార్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా ఈ యొక్క వ్యాక్సిన్ వినియోగించుకుంటే భవిష్యత్తులో ఎలాంటి క్యాన్సర్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని దీనిని ప్రజలకు మరింత చేరువచేసి అవగాహన పెంచాలని వైద్య సిబ్బందిని కోరారు, ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎండి మసూద్ అలీ, ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు తేజ రాని, శ్యామల పాల్గొన్నారు.




# అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి ప్రతిభ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఎరోడెక్స్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2026 మే 28, 29 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి ప్రతిభ కనబరిచారు. "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ టెక్నాలజీ, సైన్స్ అండ్ మల్టీడిసిప్లినరీ ఇన్నోవేషన్--2026" అంశంపై జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో ఆయన సమర్పించిన "మీడియా స్టడీస్, డిజిటల్ కమ్యూనికేషన్ అండ్ కాంటెంపరరీ జర్నలిజం" పరిశోధన పత్రం ఉత్తమ పరిశోధన పత్రంగా ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డిని అభినందించారు. అంతర్జాతీయ వేదికపై తన పరిశోధనా ప్రతిభతో కాకతీయ విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక మీడియా అధ్యయనాలు, డిజిటల్ కమ్యూనికేషన్ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని నాణ్యమైన పరిశోధనల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు అందుకోవడం వ్యక్తిగత విజయమే కాకుండా కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా, పరిశోధనా ప్రస్థానానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ఓ ఎస్ డి ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి, డాక్టర్ హరి కుమార్, రమేష్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# 32వ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన.

## ఉచిత బ్రేక్ ఫాస్ట్ స్కీమును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ పల్లం పద్మా రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాపకంగా ప్రవేశపెట్టిన ఉచిత బ్రేక్ ఫాస్ట్ స్కీంను సోమవారం 32 వ డివిజన్ లో ఆకారపు వీరలక్ష్మి పాఠశాలలో స్కూల్ రీఓపెన్ భాగంగా ఉచిత బ్రేక్ ఫాస్ట్ పిల్లలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ రవిలి గారు, మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ మురళీధర్ గారి సహకారంతో పిల్లలందరూ పోషక ఆహార లోపాన్ని నేరుగా ఎదుర్కోడానికి మరియు విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి విద్యాశాఖ పున ప్రారంభంతో ప్రభుత్వ ఉచిత అల్పాహారం పథకాన్ని ప్రారంభించింది అని అన్నారు ప్రతిరోజు బ్రేక్ ఫాస్ట్ మరియు మధ్యాహ్న భోజనం చేసి మంచిగా చదువుకోవాలని పిల్లలందరికీ చెప్పడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ ౹ కవిత స్కూల్ టీచర్స్ దీ. రాణి,వీ. రాధిక,జూ. మురళీధర్,ూ.రమేష్,ూ. శ్రీనివాస్,ూ. సుభద్ర,ఎ. సరిత, జగదీష్, నాగవెల్లి సంపత్ తదితరులు డివిజన్లోని కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# టెట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

**వరంగల్ పోలీస్ కమిషనర్**

రేపటి నుండి ప్రారంభం అయ్యే టెట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో రేపటి నుండి మొదలుకొని 22వ తారీకు వరకు కొనసాగే టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయబడతాయని. ఈ ఉత్తర ప్రకారం పరీక్ష జరిగే 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమి కూడటం, సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించబడ్డాయని, అలాగే పరీక్షా జరిగే పరిసరాలలో పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని.ఈ ఉత్తర్వులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని. ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..

**నీలగిరి వార్త ప్రతినిధి**

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు స్వీకరణ: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.
గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు



సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**


జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 93 దరఖాస్తులు వచ్చాయని భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, గృహాలు, రెవెన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన వినతులు ప్రజలు సమర్పించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్.వి. గిరి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముస్లిం షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో కుట్టుమిషన్లు..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి జూన్ 15**

కరీంనగర్ టౌన్ ఏ ఐ ఎం ఐ ఎం అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సాబ్ నాయకత్వంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించినట్లు ౼×వీ×వీ 52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అన్నెమల్ల సురేష్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకం కింద పంపిణీ చేయాల్సిన కుట్టు మిషన్లు ప్రస్తుతం కరీంనగర్‌లోని ముస్లిం షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో నిల్వఉంచబడినట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఆ కుట్టు మిషన్లను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ మహిళలకు 100 శాతం పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ముఖ్యంగా మానకొండూర్,హుజూరాబాద్, చొప్పదండి మరియు కరీంనగర్అసెంబ్లీనియోజకవర్గాలకు చెందిన ఆన్‌లైన్ దరఖాస్తుదారులైనమహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తే వారు స్వయం ఉపాధి పొందడంతో పాటుఆర్థికంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.
ఈ విషయంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, నిల్వలో ఉన్న కుట్టు మిషన్లను వెంటనే విడుదల చేసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో రొండి అరుణ్, ఇస్రార్ అహ్మద్ షాకిర్, అబ్దుల్ మజీద్ ఖాన్, బండారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# అనుపురం చింతలటాన అంగన్వాడి కేంద్రంలలో అమ్మ మాట అంగన్వాడి బాట

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్మయి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు అనుపురం చింతలటాన ఆర్అండ్ ఆర్ కాలనీ ఒకటవ అంగన్వాడి కేంద్రం నందు బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్మయి ఏఎన్పి మాధవి అంగన్వాడి టీచర్ కోళ్లపురి శ్యామల గర్భవతులు తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు అనుపురం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు ఇచ్చట అనుపురం సర్పంచ్ షేర్ల రాజేశ్వరి ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి వార్డ్ సబ్యులు దుర్గేశ్ చిట్ల మహేష్ ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్లు విమల ఉజ్వల పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు









# లోకకళ్యాణార్ధం సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు హాజరైన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో లోకకళ్యాణార్థం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో శ్రీ అభినవ విద్యాతీర్థ సదనంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరు కాగా వారికి వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచనం గావించారు. వారి వెంట బ్రాహ్మణ నిత్యన్నదాన సత్ర గౌరవ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బుడంగారి మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, లైసెట్టి మల్లేశం,పబ్బ మహేష్, రాధాకిషన్ రావు, సుంకపాక రాజు, అల్లాడి శ్రీనివాస్, పసుల అంజి, గోపు మధు, తదితరులు ఉన్నారు.







# దుంపేట అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో దుంపేట గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దుంపెట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు కాని పిల్లలను గుర్తించి ప్రీ స్కూల్ కి నమోదు చేయించడం జరిగింది. నూతన విద్యార్థులను స్వాగతిస్తూ అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. గ్రామ ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉపాధ్యాయులు విఓఏ ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్లు సునీత నాగమణి ఏఎల్ఎంఎస్సీ కమిటీ సభ్యులు పిల్లలు తల్లిదండ్రులుతదితరులు పాల్గొనడం జరిగింది.





# మురళీధర్ దేశ్ పాండే కి నివాళులు అర్పించిన కళాకారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





కార్యక్రమంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ పరిరక్షణ సమితి అధ్యక్షులు మురళి దేశ్ పాండే కి వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం నందు పాండే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించనైనది ఈ కార్యక్రమంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సీనియర్ పాత్రికేయులు తీగల మల్లికార్జున్ జిల్లా కళాకారుల విభాగంప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు బొప్ప దేవయ్య కళాకారులు గొర్రె శంకర్ మామిండ్ల సత్తయ్య తదితరులు కళాకారులు పాల్గొన్నారు.